మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 166 | శుక్రవారం | 12 - 12 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## వంద శాతం వ్యాక్సినేషన్ చేయించాలి




3లో..



## ఇద్దరు రౌడీషీటర్లు జిల్లా బహిష్కరణ

మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్ లో నివాసం ఉండే కిరాయి హంతకుడు వడ్డే రామాంజనేయులు(వడ్డే అంజి), సస్పెక్ట్ షీటర్ పఠాన్ ఇమ్రాన్ ఖాన్ ను జిల్లా బహిష్కరణ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనల మేరకు ఇద్దరిపై జిల్లా కలెక్టర్ బుధవారం 2 లో..

## రైల్వే కూలీల సమస్యలు పరిష్కరించాలి

### - పార్లమెంట్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




మనగళం, ప్రత్యేక ప్రతినిధి : భారతదేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో పనిచేసే కూలీల సమస్యలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని గురువారం నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పోర్టర్ల జీవనోపాధిని కాపాడాలని, దేశంలోని అన్ని రైల్వే స్టేషన్లలలో పోర్టర్ జీవనోపాధి (కూలీలు )అని కూడా పిలుస్తారని, ఈ రైల్వే కూలీలు దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో పనిచేస్తున్నారని అన్నారు. బ్యాటరీతో నడిచే వాహనాలు, బస్సు సేవలను కూడా అవుట్ సోర్స్ చేస్తున్నామని, దీంతో రైల్వే కూలీల(పోర్టర్) ఆదాయం పడిపోయిందన్నారు. కూలీల ఆదాయం కూడా తగ్గడంతో రైల్వే కూలీల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తెచ్చారు. రైల్వే బోర్డు 2008లో ఇలాంటి సంక్షోభాన్ని పరిష్కరించిందని, ఇక్కడ ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందించారని, ఈ పోర్టర్లను రైల్వేలలో ఉంచారు. కాబట్టి నేను అభ్యర్థిస్తున్నాను. రైల్వే కూలీలకు రక్షణ, క్రమబద్ధీకరణ చేయాలని, ఆధునీకరణ యుగంలో బలహీనమైన శ్రామిక శక్తికి సామాజిక భద్రతను అందించడానికి ఒక సమగ్ర పథకాన్ని ప్రవేశపెట్టాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను కోరారు.



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

### బెంగాల్‌ను మినహాయించి 6 రాష్ట్రాలకు సర్ గడువు పొడిగింపు

మన గళం, న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ గడువును పొడిగిస్తూ కొత్త షెడ్యూల్‌ను ప్రకటించింది. అయితే, ఈ జాబితాలో పశ్చిమ బెంగాల్ లేకపోవడం రాజకీయంగా విశేషంగా మారింది. సర్ ప్రక్రియపై అక్కడ ప్రతిపక్షాలు తీవ్రంగా అలుగులు పెట్టుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం ప్రకారం తమిళనాడు, గుజరాత్‌లో ఫారమ్‌లు నింపడానికి గడువు డిసెంబర్ 14 వరకు 2 లో..

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి





- రాజకీయాలతోపాటు అన్ని అంశాలను కవర్ చేయాలి
- మహబూబ్ నగర్ జిల్లాలో సుమన్ టీవీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఫ్రాంచైసీ పార్టనర్ నగరూరు రాఘవేంద్ర

మనగళం, మహబూబ్ నగర్ : ప్రజా సమస్య పరిష్కారమే లక్ష్యంగా రిపోర్టర్లు ముందుకు సాగాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, ఉమ్మడి కర్నూలు జిల్లాల సుమన్ టీవీ ఫ్రాంచైసీ పార్టనర్ నగరూరు రాఘవేంద్ర సూచించారు. జిల్లా కేంద్రం మహబూబ్ నగర్, శ్రీనివాస్ కాలనీలో గురువారం సుమన్ టీవీ కార్యాలయాన్ని నగరూరు రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సుమన్ టీవీ ఇన్ చార్జ్ మనిప్రసాద్ తోపాటు రిపోర్టర్లకు నగరూరు రాఘవేంద్ర అభినందనలు తెలిపారు. అనంతరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, ఉమ్మడి కర్నూలు జిల్లాల ఫ్రాంచైసీ పార్టనర్ నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ రాజకీయాలే కాకుండా అన్ని అంశాలను కవర్ చేయాలని సూచించారు. ప్రజల పక్షాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కథనాలు ఉండాలని స్పష్టం చేశారు. అన్ని సౌకర్యాలతో సుమన్ టీవీ కార్యాలయాన్ని ప్రారంభించామని, ఉమ్మడి మహబూబ్ నగర్ లో పూర్తి స్థాయిలో విస్తరించాలన్నారు. ప్రజా సమస్యలను లేవనెత్తే విషయాలో రాజీ పడొద్దని, పేదలకు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. తదనంతరం నగరూరు రాఘవేంద్రను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సుమన్ టీవీ ఇన్ చార్జ్ మనిప్రసాద్ ఘనంగా సన్మానించారు. పూల మాలవేసి శాలువా కప్పి మెమొంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ఇన్చార్జి మణి ప్రసాద్ కెమెరామెన్ కరుణాకర్ శివశెట్టి, తో పాటు తదితరులు పాల్గొన్నారు



## ఇక ఆధార్ ఓటీపీ తప్పనిసరి



- అక్రమాలకు చెక్ పెట్టే దిశగా రైల్వే కొత్త చర్యలు
- దశలవారీగా అన్ని రైళ్లలో అమలు కానున్న ఓటీపీ వెరిఫికేషన్

మన గళం, న్యూఢిల్లీ : తత్కాల్ టికెట్ బుకింగ్‌లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తత్కాల్ టికెట్ బుక్ చేయాలంటే ఆధార్ ఓటీపీ వెరిఫికేషన్ తప్పనిసరి కానుంది. ఇప్పుడే 322 రైళ్లలో అమల్లో ఉన్న ఈ విధానాన్ని త్వరలో దేశంలోని అన్ని రైళ్లకు విస్తరించనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా తత్కాల్ టికెట్ బుక్ చేసినా, బుకింగ్ కౌంటర్ వద్ద కొనుగోలు చేసినా ఆధార్‌కు వచ్చిన ఓటీపీని 2 లో..

## ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలి

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




మన గళం, అమరావతి : అమరావతిలో ఏర్పాటు కాబోయే క్వాంటం వ్యాలీ ప్రపంచస్థాయి ఆధునిక పరిశోధనలకు కేంద్రబిందువుగా ఎదగాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. సాంకేతిక రంగంలో వేగంగా జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని, క్వాంటం కంప్యూటింగ్‌ను విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన వంటి కీలక రంగాలలో వినియోగించే దిశగా రాష్ట్రం ముందుకు సాగాలని సూచించారు. ఈ ప్రయోజనాలన్నింటినీ అందించే ఎకో సిస్టం అమరావతిలో ఏర్పడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ ప్రఖ్యాత పరిశోధనా 2 లో..



## గ్రామీణ రహదారుల అభివృద్ధికి భారీ నిధుల విడుదల

మన గళం, అమరావతి : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి భారీగా రూ. 2,123 కోట్లు విడుదల చేసినందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సహచర మంత్రులతో కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు మంత్రి అనిత తెలిపారు. ఈ నిధుల విడుదలతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వైపుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన అడుగు ఇది అని ఆమె పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం 2 లో..

## భారత జలాల్లోకి పాక్ బోటు ప్రవేశం



మన గళం, న్యూఢిల్లీ : గుజరాత్ తీరం వద్ద భారత సముద్ర జలాల్లోకి పాకిస్థాన్‌కు చెందిన ఒక బోటు చొరబడిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. డిసెంబర్ 10న ఈ బోటును గుర్తించిన భారత తీర 2 లో..

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

కొనసాగుతుంది. అనంతరం డిసెంబర్ 19న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానుంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ప్రక్రియ డిసెంబర్ 18తో ముగుస్తుంది. ఈ రెండు రాష్ట్రాల డ్రాఫ్ట్ జాబితాలు డిసెంబర్ 23న విడుదల చేయనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకూ ఫారమ్‌ల సమర్పణకు అవకాశం ఉండగా, ముసాయిదా జాబితా డిసెంబర్ 31న ప్రకటించబడనుంది. ఇక గోవా, గుజరాత్, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో ఫారమ్‌లు దాఖలు చేసే గడువు ఈరోజుతో, అంటే డిసెంబర్ 11, 2025తో ముగిసింది. ఈ రాష్ట్రాల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలు డిసెంబర్ 16న ప్రచురించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. కేరళలో సర్ షెడ్యూల్‌ను అప్పటికే మార్చినందున, అక్కడ ప్రక్రియ డిసెంబర్ 18లోపే పూర్తవ్వాలి. ముసాయిదా జాబితా డిసెంబర్ 23న వెలువడనుంది. ఈ నేపథ్యంలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్నసర్ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించాలని సూచిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఆదేశం ఇచ్చింది. బూత్ స్థాయిలో తయారు చేసిన గైర్హాజరు, బదిలీ చేసిన, మరణించిన లేదా నకిలీ ఓటర్ల జాబితాలను ప్రతి రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లతో పంచుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రధాన ఎన్నికలాధికారులకు ప్రత్యేక ఆదేశాలు పంపినట్లు వెల్లడించింది.

# ఇక ఆధార్ ఓటీపీ తప్పనిసరి

వెరిఫై చేయాల్సిందే. ధృవీకరణ పూర్తికాకపోతే టికెట్ కాదు. ఈ కొత్త నిబంధన వల్ల అక్రమాలు గణనీయంగా తగ్గాయని, అందువల్ల తత్కాల్ టికెట్ల లభ్యత సమయం కూడా పెరిగిందని మంత్రి వెల్లడించారు. పార్లమెంట్‌లో మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్, ఆన్‌లైన్‌లో 322 రైళ్లలో, కౌంటర్ల వద్ద 211 రైళ్లలో ఓటీపీ వెరిఫికేషన్ ఇప్పటికే అమల్లో ఉందని చెప్పారు. దశలవారీగా అన్ని రైళ్లకు ఈ ప్రక్రియను విస్తరించనున్నట్లు తెలిపారు. 96 రైళ్లలో 95 శాతం వరకు ధృవీకరించబడిన తత్కాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చినట్లు వివరించారు. అక్రమాల నియంత్రణలో భాగంగా ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటివరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను నిషేధించినట్లు వెల్లడించారు. నిజమైన ప్రయాణికులను గుర్తించేందుకు వంటి యాంటీ–బాట్ టెక్నాలజీలను ఉపయోగిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. అనుమానాస్పద పీఎన్ఆర్‌లపై నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో అనేక ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఫేక్ ఐడీలు, బాట్ సాఫ్ట్‌వేర్ ద్వారా టికెట్లను దోచుకునే నెట్‌వర్క్‌లపై కఠినమైన చర్యలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

## భారత జలాల్లోకి పాక్ బోటు ప్రవేశం

రక్షక దళం (ఐసీజీ) వెంటనే అప్రమత్తమై ప్రత్యేక నౌకను సంఘటన స్థలానికి పంపింది. సకాలంలో స్పందించిన కోస్ట్ గార్డ్ అడ్డుకుని స్వాధీనం చేసుకుంది. బోటులో ప్రయాణిస్తున్న 11 మంది పాక్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. తొలి దర్యాప్తు అనంతరం వారిని జఖావ్ మెరైన్ పోలీసులకు అప్పగించినట్లు గుజరాత్ రక్షణ శాఖ పీఆర్వో వింగ్ కమాండర్ అభిషేక్ కుమార్ తివారీ వెల్లడించారు. వారు భారత జలాల్లోకి ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ ఆపరేషన్‌ను ధృవీకరిస్తూ కీలక ప్రకటన విడుదల చేసింది. సముద్ర సరిహద్దుల రక్షణలో ఏ మాత్రం రాజీ పడబోమన్న భారత సంకల్పాన్ని ఈ చర్య ప్రతిబింబిస్తోందని పేర్కొంది. అంతర్జాతీయ సముద్ర చట్టాల ప్రకారం చేపట్టిన ఈ చురుకైన ఆపరేషన్ సముద్ర భద్రతా వ్యూహంలో తమ నిఘా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందని తెలిపింది. గుజరాత్ తీర ప్రాంతంలో ఇలాంటి ఘటనలు తరచూ జరిగే నేపథ్యంలో కోస్ట్ గార్డ్ మరింత అప్రమత్తతను పాటిస్తోంది. ఏ అనుమానాస్పద చలనం వెంటనే గుర్తించి, తగిన చర్యలు తీసుకునే విధంగా ఆధునిక పరికరాలతో నిఘాను బలపరిచినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.

# ఇద్దరు రౌడీషీటర్లు జిల్లా బహిష్కరణ

జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వడ్డే అంజి), పఠాన్ ఇమ్రాన్ ఖాన్ నేరాలను వివరించారు. కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ తోపాటు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో వడ్డే అంజిపై 17కు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. హత్యలు, దోపిడీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం తదితర కేసులు నమోదయి ఉన్నాయన్నారు. అదే విధంగా పఠాన్ ఇమ్రాన్ ఖాన్ సుమారు 19 క్రిమినల్ కేసుల్లో నిందితుడు గా ఉన్నాడన్నారు. వీరు పలుమార్లు రిమాండ్ కు వెళ్లినా ఎటువంటి మార్పు రాలేదన్నారు. అదేవిధంగా 2022 లో వీరిద్దరూ కూడా పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వుల కింద కడప సెంట్రల్ జైల్లో ఖైదు చేయబడినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉన్నారన్నారు ఎవరైనా రౌడీయిజంతో అరాచక శక్తులుగా మారి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగజేసే విధంగా ప్రవర్తిస్తే జిల్లా బహిష్కరణతో పాటుగా పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ఇంకా కొంత మంది పై కూడా జిల్లా బహిష్కరణ గురించి పరిశీలనలో ఉన్నాయని, ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.

# ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలి




సంస్థలతో కలిసి పనిచేస్తున్న పరిశోధకులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తల ప్రతినిధి బృందంతో సీఎం సచివాలయంలో సమావేశమయ్యారు. వైద్యరంగంలో నూతన ఔషధాల రూపకల్పన, సంక్లిష్ట జీవచర్యలపై అధ్యయనం, మెటీరియల్ సైన్స్ రంగంలో ఆధునిక పరిశోధనలు చేయడానికి గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ఏర్పాటు చేయాలని బృందం ప్రతిపాదించింది. తాజా సాంకేతికతతో పరిశోధనలను వేగవంతం చేయగల సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉందని వారు వివరించారు. దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా అమరావతిలో ఈ ఫౌండ్రీ స్థాపన జరుగుతుందని బృందం వెల్లడించింది. భారతీయ పరిశోధకులు, స్టార్టప్‌లు, బయోటెక్ పరిశ్రమలు ప్రపంచ స్థాయి అవకాశాలు పొందేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. సాంకేతికంగా ఉన్నతమైన వాతావరణం, పరిశోధనలకు అవసరమైన ప్రత్యేక మౌలిక వసతులను క్వాంటం వ్యాలీ అందించగలదని వ్యాఖ్యానించారు. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ బృందం ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఆరోగ్యరంగంలో, ఔషధ పరిశ్రమలో, భవిష్యత్ పరిశోధనలలో క్వాంటం టెక్నాలజీ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా అమరావతిలో అత్యాధునిక సైన్స్ ఎకో సిస్టం ఆవిర్భవిస్తోందని సీఎం భావించారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి భారీ నిధుల విడుదల

లభించినట్లు మంత్రి అనిత వెల్లడించారు. మొత్తం 13 గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.18.16 కోట్లు కేటాయించటం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తం కానుందని తెలిపారు. సాధారణ ప్రజల ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య కార్యకలాపాలకు ఈ రహదారులు తోడ్పడనున్నాయని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫేజ్–1 కింద విడుదలైన ఈ నిధులతో 26 జిల్లాల్లోని 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 వేల కిలోమీటర్ల మేర 1,229 రహదారులు బలోపేతం కానున్నాయని మంత్రి అనిత పేర్కొన్నారు. గ్రామీణ అగత్యాలకు అనుగుణంగా, ప్రతి ప్రాంతం లోపాలను పరిగణనలోకి తీసుకొని రహదారి పనులను ప్రాధాన్యంతో చేపడతామని తెలిపారు. గ్రామీణ



రహదారుల అభివృద్ధి రాష్ట్ర పురోగతికి మూలస్తంభం అని, ఈ నిధుల విడుదల రైతులకు, గ్రామీణ ప్రజలకు పెద్ద ఊరట కలిగిస్తుందని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. త్వరితగతిన టెండర్లు, పనుల ప్రారంభానికి సంబంధించి శాఖలతో సమన్వయం జరుపుతున్నట్లు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఓపెన్‌టెక్స్‌ను ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

- కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్ పెట్టుబడులపై చర్చ
- నైపుణ్యాభివృద్ధి ఇంటర్న్‌షిప్‌లకు సంయుక్త కార్యక్రమాల ప్రతిపాదన

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి, ఐటి మరియు డిజిటల్ ఆవిష్కరణల మంత్రి నారా లోకేష్, ఎంటర్‌ప్రైజ్ సమాచార నిర్వహణ మరియు కృత్రిమ మేధస్సులో ప్రపంచంలో అగ్రగామి అయిన ఓపెన్‌టెక్స్ట్ సీనియర్ ఉపాధ్యక్షుడు జాన్ రాడ్కోతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక రంగాలలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్, తదుపరి తరం డిజిటల్ సాంకేతికతల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ ఓపెన్‌టెక్స్‌ను ఆహ్వానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యం అందించేందుకు సంయుక్త నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను ప్రారంభించాలనే ప్రతిపాదనను ఆయన ముందుంచారు. టియర్–2 నగరాల్లో విస్తరణకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను తమ ఫస్ట్ వ్యూహంలో భాగంగా ఓపెన్‌టెక్స్ట్ పరిశీలిస్తుందని జాన్ రాడ్కో వెల్లడించారు. అభివృద్ధి వేగం, పారదర్శక పరిపాలన, పెట్టుబడులకు అనుకూల వాతావరణం రాష్ట్రంలో ఉన్నాయని ఆయన ప్రశంసించారు. రాష్ట్రంలో ఆధునిక పరిశ్రమలు, కొత్త ఉద్యోగావకాశాలు, డిజిటల్ రంగ అభివృద్ధికి ఈ సమావేశం మైలురాయిగా




నిలుస్తుందని, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి హామీలకు పొంతన లేదు

- విద్యుత్ ఛార్జీల పెంపు.. చంద్రబాబు మాటలు, ప్రభుత్వ చర్యలు విరుద్ధం: వైఎస్ షర్మిల
- సర్దుబాటు బిల్లులు, కొత్త భారం ప్రజలకు వరుస షాకులు
- వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించాలని షర్మిల డిమాండ్




మన గళం, అమరావతి : “చెప్పేవి శ్రీరంగనీతులు, చేసేవి దొంగ పనులు” అన్నట్లు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ముఖ్యంగా విద్యుత్ ఛార్జీల పెంపు విషయంలో ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. విద్యుత్ నియంత్రణ మండలి విడుదల చేసిన కొత్త ప్రతిపాదనలు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలకు అసలు పొంతన లేకుండా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. విద్యుత్ నియంత్రణ మండలి లక్షల కోట్ల మేర భారం ప్రజలపై మోపేందుకు సిద్ధమవుతుంటే, మరోవైపు ముఖ్యమంత్రి మాత్రం “ఛార్జీలు పెరగవు” అని చెబుతుండటం ప్రజలను తప్పుదారి పట్టించే చర్య అని షర్మిల అన్నారు. ప్రజాభిప్రాయం కోసం ప్రకటన కూడా విడుదలైన దశలో సీఎం మాటలు ఇప్పుడు పాత చింతకాయ పచ్చడిలా మారాయని ఆమె వ్యాఖ్యానించారు.

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడవకముందే ప్రభుత్వం ప్రజలకు వరుసగా షాకులు ఇచ్చిందని షర్మిల అన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల సర్దుబాటు బిల్లులతో జనాల జేబులు ఖాళీ చేశారని, ఇప్పుడు పగటి%-%రాత్రి ధరలు పేరుతో మరో భారీ భారం మోపేందుకు ప్రయత్నించడం నిజంగా ప్రజలను దోచే చర్య అని ఆమె పేర్కొన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి రాష్ట్ర ప్రజలు ఏడాదికో విపరీత షాక్‌కి గురవుతుండటం దారుణమని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. లోటు పేరుతో ప్రజలపై భారాలు వేయడం అత్యంత అన్యాయం అని షర్మిల అన్నారు. నిజంగా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సీఎం చెప్పాలనుకుంటే, వెంటనే చర్యలతో నిరూపించాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిపాదించిన వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని అధికారికంగా ప్రకటించాలని ఆమె కోరారు. ఇప్పటి వరకు ప్రజలపై మోపిన మరో పెద్ద మొత్తంలోని సర్దుబాటు ఛార్జీలను కూడా రద్దు చేస్తున్నట్టు వెంటనే ప్రకటించాలి అని షర్మిల డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నిజాయితీ చంద్రబాబులో ఉందో లేదో ఇది పరీక్షించే సమయమని ఆమె తేల్చిచెప్పారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## వంద శాతం వ్యాక్సినేషన్ చేయించాలి

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు సిటీ : డిసెంబర్ 21 నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో వంద శాతం వ్యాక్సినేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్య శాలలోని ఓల్డ్ సిఎల్జి బ్లాక్ లో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ లకు, సూపర్వైజర్ లకు, ఇతర వైద్య సిబ్బందికి పల్స్ పోలియో సెన్సిటైజేషన్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలపై ప్రజల నుండి వంద శాతం పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాలని సూచించారు. వైద్య సేలపై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు.ఈ అంశాల్లో ప్రజలు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రజలు సంతృప్తి చెందేలా పిహెచ్సి, యుపిహెచ్సి లలో వైద్యులు అందుబాటులో ఉండి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ లు వారానికి 2 సార్లు సమీక్ష నిర్వహించుకుని, ఇకపై ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కొన్ని పిహెచ్సి లలో 5 కంటే తక్కువ డెలివరీలు జరుగుతున్నాయని, ఖచ్చితంగా కనీసం 10 డెలివరీ లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ లను ఆదేశించారు. డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా రైల్వే స్టేషన్లు, బస్ స్టాప్‌లు, మార్కెట్లు తదితర ప్రదేశాలలో 1600 వ్యాక్సినేషన్ బూత్ లను, 52 పోలియో ట్రాన్సిట్ పాయింట్ (పీటీపీ) లను ఏర్పాటు చేశామని, 63 మొబైల్ టీం లను నియ మించామని కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో డీ ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, జిజి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు అర్బన్ పరిధిలోని 34,36 వార్డులలో రూ 3.29 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజలు చేశారు. 34 వ వార్డ్ నిర్మల్ నగర్, కృష్ణ రెడ్డి నగర్, బృందావన్ నగర్, గణేష్ నగర్ లలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్ట నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా 36 వార్డ్ రిలయన్స్ మార్ట్ కోడుమూరు రోడ్ నుండి రిచ్ మండ్ విల్లాస్ వరకు, పెద్దపాడు, అయ్యవారి నాగలాపురంలో చేపట్టనున్న రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్ట నిర్మాణాలకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ శివమ్మ, ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, సొసైటీ చైర్మన్ పర్ల శేఖర్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజీ గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ లోకేశ్వర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్వీ రామకృష్ణ, టీడీపీ మహిళా నాయకురాలు శైలజ యాదవ్, రాములమ్మ, కేతురు మధు,కురువ ధనుంజయ,నాగరాజు, భాస్కర్ గౌడ్,సల్కాపురేం దేవేందర్ రెడ్డి, నెర్వాడ మధు సుధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ విశ్వనాథన్ ను కలిసిన నాయకులు



మనగళం, కర్నూలు సిటీ : సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్ ను మీడియం అండ్ స్మాల్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ నవ్యాంధ్రప్రదేశ్ నాయకులు కలిశారు. సెక్రటేరియట్ 1 బ్లాక్ లో కేఎస్ విశ్వనాథన్ ను అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రటరీ గురుకాంతాచారి కలిసి సమస్యలను వివరించారు. ఎం ప్యానల్ మెంట్ లేని చిన్న పత్రికలు ఉమ్మడి జిల్లాల్లో ఏదో ఒక జిల్లాలో అక్రి డేషన్స్ తీసుకోవాలంటూ జిల్లాల్లో ఉన్న సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు హుకుం జారీ చేస్తున్నారని తెలిపారు. చిన్న పత్రికలకు ఉమ్మడి జిల్లాల్లో అక్రిడేషన్స్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారన్నారు. ఉమ్మడి జిల్లాల్లో అక్రిడేషన్స్ అవకావం కల్పించిన కేఎస్ విశ్వనాథన్ కు వారు అభినందనలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిధి సేకరణ



మనగళం, కర్నూలు సిటీ : డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నం నగరంలో సీఐటీయూ అఖిలభారత మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో విజయవంతం కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘీభావంగా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో నాయకులు విరాళాలు సేకరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఏ కృష్ణ, నాయకులు బి మద్దిలేటి, మల్లేష్, శేఖర్, వీరస్వామి, పూలరంగడు, రవి తదితరులు ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ విరాళాలు ఇచ్చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మిక కర్షక ఐక్యత కోసం నిరంతరం ప్రయత్నం చేస్తామన్నారు. రాబోయే కాలంలో కార్మిక ఉద్యమంలో రైతు సంఘం తన వంతు పాత్ర నిర్వహిస్తుందని తెలిపారు.

## హింసను అరికడదాం... హక్కులను సాధించుకుందాం




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగర పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ బీసీ కాలనీ హింస వ్యతిరేక దినోత్సవం– మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల మాట్లాడుతూ మహిళలకు ఢిల్లీ నుంచి గల్లీ దాకా రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను వంటింటికి పరిమిత%శీ% చేయాలని కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. బెల్ట్ షాపులు అడుగడుగునా అమ్ముతున్న ప్రభుత్వాలు చర్య తీసుకోవడం లేదన్నారు. మన ఆవరణం చుట్టుపక్కల ఉన్న బెల్టు షాపులను ఎత్తివేసేంతవరకు పోరాటనికి ప్రతి ఒక్క మహిళ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను మనం సాధించుకోవాలని, రిజర్వేషన్లను సాధించుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకురాళ్లు మహేశ్వరమ్మ, షేకున్, సుగుణ, సరస్వతి, తులసి, సోఫియా, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జైళ్లను తనిఖీ చేసిన జిల్లా జడ్జి



మనగళం, కర్నూలు క్రైం : జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ అధ్యక్షుడు జి. కబర్థి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం పురుషులు, మహిళల జైళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలు నందు ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్, క్లినిక్ ను తనిఖీ చేశారు. ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క, క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఖైదీలు వారి కున్న హక్కుల ను తెలుసు కోవాలని తెలిపారు. ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్లు పై బడిన ఖైదీలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని, త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైదీలకు అందించే ఆహారాన్ని,రేషన్, ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీ లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి

మనగళం, కర్నూలు క్రైం : హెర్నియా సర్జరీ కోసం వచ్చిన మహిళా ప్రాణాలు తీసిన మెడికవర్ హాస్పిటల్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా, ఉపాధ్యక్షులు హుస్సేన్ బాషా డిమాండ్ చేశారు. మెడికవర్ హాస్పిటల్ లో ఒక మహిళ మృతి చెందిందన్న విషయం తెలుసుకున్న డీవైఎఫ్ఐ నాయకులు అక్కడికి వెళ్లి మృతురాలి సభ్యులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన లీలావతి (53సంవత్సరాలు) హెర్నియా సమస్యతో బాధపడుతూ మేడికవర్ హాస్పిటల్ లో గత నాలుగు రోజుల క్రితం అడ్మిట్ అయిందన్నారు. 10వ తేదీ సర్జరీ చేశారు. ఆమె కుమారుడు చూసేందుకు ప్రయత్నించగా మత్తులో ఉంది ఇప్పుడొద్దని డాక్టర్లు సూచించారన్నారు. అయితే11వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు మీ అమ్మకు స్ట్రోక్ వచ్చిందని... వెళ్లి చూడండని కుమారుడికి డాక్టర్లు సూచించారు. అతను వెళ్లేలోపే పది నిమిషాల్లోనే మేమేమీ చేయలేకపోయాము... మీ అమ్మ చనిపోయిందని చెప్పడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పెద్ద కార్పొరేట్ హాస్పిటల్ లో లక్షల రూపాయలు కట్టి ప్రాణాలకు ఎలాంటి ఆపద వచ్చినా వాళ్లు చూసుకుంటారనే భరోసాతో, రక్షణ ఉంటుందని ధైర్యంతో జాయిన్ అయితే హాస్పిటల్లో ఉన్న పేషెంట్లకి స్ట్రోక్ వచ్చిందని చెప్పి తప్పించుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 24 గంటలు ఐసీయూలో ఉండే డాక్టర్ల మధ్య పేషెంట్ కు గుండెపోటు వస్తే దానికి వారు ఏమి చేయలేకపోతే మరెందుకు లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. ప్రజలను రకరకాల మాటలు చెప్పి మోసం చేస్తూ డబ్బే పరమావధిగా వ్యాపారం చేస్తున్న మెడికవర్ హాస్పిటల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు మేడి కవర్ హాస్పిటల్ ను సందర్శించి లోటుపాట్లను గుర్తించి మహిళ మృతికి కారణమైన హాస్పిటల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా చనిపోవడానికి కారణాలన్నింటినీ వెలికి తీయాలని, కర్నూల్ నగరంలో మరేఎక్కడ ఏ హాస్పిటల్లో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# ఖాళీ స్థలాలను స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలి

**– 14వ తేదీ నాటికి అపరిశుభ్రంగా ఉంటే జరిమానాలు – నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకునేందుకు సన్నద్ధం అవుతున్న కర్నూలు నగరాన్ని ముందుకు క్లీన్ అండ్ గ్రీన్ సిటీ తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ నిర్మాణానికి నగరపాలక తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ నిర్మాణంలో భాగంగా 4 ప్రధాన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వాటిని సమర్థవంతంగా ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయగలిగితే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ఆవిర్భావం అవుతుందన్నారు. ఖాళీ స్థలాలను 14వ తేదీ నాటికి తప్పనిసరిగా యజమానులు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలని, లేనిపక్షంలో తామే శుభ్రం చేయించి జరిమానాలు విధిస్తామని స్పష్టంగా చేశారు. 325 ఖాళీ స్థలాలను గుర్తించి 182 యజమానులకు పలుమార్లు నోటీసులు జారీ చేశామని, యజమానులు ఆచూకీ లభించకపోవడంతో 143 మందికి నోటీసులు అందలేదన్నారు. 14వ తేదీ నాటికి యజమానులకు నోటీసులు అందకపోయిన స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాల్సిందేనని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 23 మంది జంతు యజమానులు, 31 పందుల పెంపకపుదారులను గుర్తించామని, వారంలోపు వారు పశువులను, జంతువులను నగర శివార్లలోని చెల్లించకపోతే తాము ఆధీనంలోకి తీసుకుంటామని చెప్పారు. రహదారులపై జంతువులు, పశువులను వదిలేయడం వల్ల ప్రమాదాలు, అసౌకర్యాలు ఎక్కువవుతున్నాయని కమిషనర్ స్పష్టం చేశారు. ఇకపై జంతువులు రహదారులపై సంచరిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పశు వులను తాత్కాలికంగా ఉంచేందుకు ప్రధాన ప్రాంతాల్లో ప్రదేశాల గుర్తింపు ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. అదేవిధంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రార్థన మందిరాలు వంటి జనసమ్మర్ద సంస్థలు వీధి కుక్కలు లోపలికి రాకుండా వెంటనే ప్రహారీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ మిగిలిన ఆహారాన్ని రహదారులపై పడేయడం వల్ల వీధి కుక్కల బెడద పెరుగుతోందని, ఇకపై అటువంటి చర్యలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## కోడుమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సచివాలయం సందర్శించిన ఎంపీడీవో






మన గళం కోడుమూరు: కోడుమూరు మండల కేంద్రంలోని కోడుమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సచివాలయం 1 అదేవిధంగా సచివాలయం ఐదును పర్యవేక్షణ చేసి గ్రామ సచివాలయం సిబ్బంది కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి ఉదయం 10:30 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు కచ్చితంగా బయోమెట్రిక్ అటెంన్స్ వేయాలి సర్వే పెండింగ్ ఉన్నటువంటి అన్నింటిని కూడా కంప్లీట్ చేయాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి అనేటువంటి విషయాలు తెలియజేయడమైనది అదే విధంగా మండలంలోని హౌసింగ్ ఆఫీస్ నందు సర్వే వివరాలు అదేవిధంగా గృహ నిర్మాణ లబ్ధిదారుల యొక్క వెరిఫికేషన్ ప్రాసెస్ కు సంబంధించి మండల కేంద్రంలో ఉన్నటువంటి గృహ నిర్మాణ శాఖ కార్యాలయం కూడా సందర్శించి సూచనలు ఇవ్వడం జరిగినది అదేవిధంగా మండల పరిధిలోని యువతీ యువకులు ఎవరైతే చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారో వారందరికీ కూడా కౌశలం పేరు మీద ప్రతి సచివాలయంలో ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి ఆ ఎగ్జామ్ లో అప్లై చేసుకున్న వాళ్లు అదే విధంగా ఆన్లైన్లో నమోదు చేసుకున్న వాళ్ళందరికీ కూడా సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ వారికి సమాచారం ఇచ్చి పిలిపించుకొని ఎగ్జామినేషన్ రాయిస్తున్నారు కాబట్టి కౌశలం పథకం కింద నమోదు చేసుకున్న ప్రతి లబ్ధిదారులు కూడా డిజిటల్ అసిస్టెంట్ ఇచ్చిన సమాచారం మేరకు సచివాలయాన్ని సందర్శించి ఎగ్జామ్ ను రాయవలసిందిగా వారు తెలియజేశారు వారు తెలియజేశారు

## మొదటి ఆదివారం మరియు మూడవ ఆదివారం షుగర్ మరియు బిపి పరీక్షలు ఉచితము






మన గళం కోడుమూరు: కోడుమూరు గ్రామ ప్రజలకు పరిసర గ్రామ ప్రజలకు శుభవార్త కోడుమూరు గ్రామం నందు అపోలో ఫార్మసీ కొత్త హంగులలో ఆధునీకరించారు దీన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అశోక్ కుమార్ విచ్చేశారు వీరు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరిగింది కర్నూలు రీజియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కే సత్యరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కోడుమూరు పట్టణంలో రెండు అపోలో ఫార్మసీ బ్రాంచీలు కలవు మా అపోలో ఫార్మసీ నందు ప్రతినెల మొదటి ఆదివారం మరియు మూడవ ఆదివారం షుగర్ మరియు బిపి పరీక్షలు ఉచితముగా నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇవ్వబడును.. ఈ సదవకాశం కోడుమూరు పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము మా అపోలో ఫార్మసీ నందు నాణ్యమైన మందులు సరసమైన ధరలకు లభించును. సరియైన శిక్షణ కలిగిన సిబ్బందిచే నిర్వహించబడును మా అపోలో ఫార్మసీ ప్రతి ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మీ సేవకై పనిచేయుచున్నది... మా ఉత్పత్తులపై స్పెషల్ డిస్కౌంట్ ఇవ్వబడును. ఈ ప్రారంభోత్సవములో కర్నూలు రీజియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కే సత్యరెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్స్ ఉమాపతి, చంద్రశేఖర్, మోహన్, ఖాదర్ మరియు మధు కుమార్ పాల్గొనడం జరిగినది..

## ఆదోని ను జిల్లాగా ప్రకటించాలి..!!

- నేటి నుంచి ఆలూరు లో నిరసన దీక్షలు.
- ఆలూరు జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం.





( ఆలూరు మనగళం ): ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని ని జిల్లాగా ప్రకటించాలని ఆలూరు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో జర్నలిస్ట్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జె ఏ సి నాయకులు కత్తి రామాంజినేయులు, ఆలూరు బ్రాంచ్ కెనాల్ అధ్యక్షులు నగరడోన కిష్టప్ప, భూపేష్, రామ్ బీమ్ నాయుడు, అశోక్, వాల్మీకి వీరేష్, వాల్మీకి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఆలూరులో ప్రాజెక్ట్ లు పూర్తి కావాలన్న, అన్ని విధాలుగా అభివృధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలన్నారు. ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమానికి కలసి రావాలన్నారు. ఆలూరులో శుక్రవారం నుంచి ఆదోని జాయింట్ యాక్షన్ కమిటి సూచన మేరకు ఆలూరు అంబేద్కర్ కూడలిలో నిర్వహిస్తున్న రిలే దీక్షలకు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ , కుల సంఘాలు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వ్యాపార సంఘాలు మద్దతు ఇవ్వాలన్నారు. పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాము యాదవ్, శేషం రామాంజినేయులు, వరుణ్, రాముడు, కృష్ణం నాయుడు, చంద్రకాంత్ రెడ్డి, వెంకటేష్, దేవరాజు, వాల్మీకి తలారి నాగార్జున, సీన పాల్గొన్నారు.

# పంచాయతీల్లో ఏకగ్రీవాల వెల్లువ




మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కనిపించిన ఏకగ్రీవాల పరంపర ఈసారి కూడా రాజకీయ వర్గాలను, పరిశీలకులను ఉలిక్కిపడేలా చేసింది. వందల గ్రామాల్లో అభ్యర్థులు పోటీకి రావడం మానుకోవడం లేదా ప్రత్యర్థులను ఒప్పించి ఏకగ్రీవానికి మార్గం సుగమం చేయడం ఈ రెండు పరిస్థితులు గ్రామీణ ప్రజాస్వామ్యానికి కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఏకగ్రీవం అనే పదం అక్షరార్థంలో శాంతి, ఏకాభిప్రాయం, అభివృద్ధి సంకల్పం వంటి సానుకూల భావనలను సూచించినా, వాస్తవ రాజకీయాల్లో దీని అర్థాలు మరింత సంక్లిష్టంగా, విభిన్న కోణాలపై ఆధారపడి ఉంటాయి.

గ్రామస్థాయి ఎన్నికల్లో ఏకగ్రీవాలు పెరగడానికి అనేక కారకాలు ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. సామాజిక మైత్రీ, కుల ఆధారిత ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలు, శాంతి పరిరక్షణ పేరుతో అధికారపక్షాల ఒత్తిడిఇవన్నీ కలిపి ఏకగ్రీవానికి మార్గం వేస్తున్నాయని గ్రామీణ నాయకత్వం చెబుతోంది. చాలా గ్రామాల్లో పోటీ పడే అవకాశాలు ఉన్న యువత, మహిళలు కూడా ఒత్తిళ్లకు లోనయ్యే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. అభ్యర్థుల ఉపసంహరణ వెనుక నిజమైన వాతావరణం ప్రజాస్వామ్యం ప్రకాశించే వేదిక కాదుబీ అది తరచుగా అధికార, ప్రభావం, ఒప్పందాల మేళవింపు.

ఏకగ్రీవాల పెరుగుదల గ్రామీణ నాయకత్వ నిర్మాణాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. ప్రజల్లో గొప్ప మద్దతు ఉన్న నాయకులు కాకుండా, ప్రభావవంతులైన కుటుంబాలు, వర్గాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఏకగ్రీవాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నట్లు అనిపిస్తుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో పోటీ అనేది కేవలం వర్తమాన రాజకీయ దశకు మాత్రమే కాదుబీ అది గ్రామాభివృద్ధికి స్ఫూర్తి, నాయకత్వానికి పరీక్ష, సమీకరణాలకు అద్దం. పోటీ లేకపోవడం వల్ల నాయకులు ప్రజల ముందు తామెంత పనికి వచ్చామో నిరూపించాల్సిన అవసరం తప్పిపోతుంది. ఈ పరిస్థితి భవిష్యత్‌లో గ్రామస్థాయిలో నాయకత్వ నాణ్యత క్రమంగా క్షీణించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి గ్రామంలో ప్రజలకు ఎన్నో మార్గాలు, ఎన్నో అభిప్రాయాలు ఉండాలి. ఏకగ్రీవం ఆ అభిప్రాయాల వైవిధ్యాన్ని తగ్గిస్తుంది. అభివృద్ధి కోసం ఏకగ్రీవం మేలు చేస్తుందని కొందరు వాదించినా, ప్రజాస్వామ్యంలో అభివృద్ధి పోటీ వల్లే వస్తుందిబీ ప్రత్యర్థి భయం వల్ల కాదు. ఈ కారణంగా, పంచాయతీ ఏకగ్రీవాల పెరుగుదల ప్రజాస్వామ్యంలో పాల్గొనే హక్కులను క్రమంగా కుదించే ప్రమాదం ఉందనే అభిప్రాయం బలపడుతోంది. గ్రామీణ అభివృద్ధి అసలు లక్ష్యమైతే, పోటీని ప్రోత్సహించే వాతావరణం అవసరంబీ నియంత్రిత రాజకీయ ఏర్పాట్లు కాదు.

అందువల్ల, ఏకగ్రీవాల పరంపరకు రెండు ముఖాలు ఉన్నాయని స్పష్టమవుతుంది. ఒకవైపు గ్రామ శాంతి, ఐక్యత పేరుతో వచ్చిన సమన్వయం కనిపించినా, మరోవైపు ప్రజాస్వామ్య పరిధిలో పోటీ తగ్గిపోవడం భవిష్యత్ రాజకీయ వ్యవస్థకు హెచ్చరిక. గ్రామీణ రాజకీయం ఏ దిశలో సాగుతుందనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రభుత్వాలు, ప్రజలు, అభ్యర్థుల బాధ్యతపై ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్యం ప్రజల చేతుల్లో బలపడాలిబీ ఒత్తిళ్లతో కాదు. ఏకగ్రీవం ఒక విజయం అని కాదు ఒక బాధ్యతగా భావించే సమయం ఇది.


మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## భారత్ ఆధిపత్యానికి నూతన బలం

శ్రీలంక కోసం భారత్ అత్యవసర మానవతా సహాయాన్ని పంపించడం కేవలం ఒక పరిపాలనా చర్య కాదుబీ భారత విదేశాంగ విధానంలోని మూడు ప్రధాన కోణాలను మానవతా బాధ్యత, ప్రాంతీయ భద్రత, జియోపాలిటికల్ సమతుల్యత ఒక్కేసారి ప్రతిబింబించే మహత్తర నిర్ణయం. భారత వాయుసేన సి%-%130 జే విమానంలో సుమారు 12 టన్నుల అత్యవసర సరఫరాల రాకతో కోలంబో అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి భారత మిత్రత్వానికి సాక్షిగా నిలిచింది. శ్రీలంకలో ఆర్థిక పునరుద్ధరణ ఇంకా పూర్తిస్థాయిలో సాగని సమయంలో, ఈ సహాయం ఆ దేశానికి ప్రాణదాయక మద్దతుగా మారింది. శ్రీలంక గత కొన్నేళు ్లగా ఆర్థిక అస్థిరత, ఇంధన కొరత, ఆహార సంక్షోభం, సామాజిక అశాంతి ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతదేశం ఇంత వేగంగా, సమగ్రంగా స్పందించడం మానవతా విలువలతో పాటు, దక్షిణాసియా ప్రాంత కేంద్రీకరణలో భారత్ తన నాయకత్వాన్ని కొనసాగించాలన్న ఓ స్పష్టమైన ధృక్పథాన్ని సూచిస్తుంది. టెంట్లు, దుప్పట్లు, వైద్య రసదులు, ఆహార ప్యాకెట్లు వంటి సహాయం కేవలం విపత్తు నిర్వహణకే పరిమితం కాకుండా, శ్రీలంక ప్రజల్లో భారతంపై నమ్మకాన్ని బలోపేతం చేసే ముఖ్య అంశంగా మారింది. దక్షిణాసియా రాజకీయాల్లో శ్రీలంక ఒక కీలక స్థానాన్ని కలిగి ఉంది. భారత మహాసముద్రంలో వ్యూహాత్మకంగా ఉన్న ఆ దేశం, పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థ, విదేశీ పెట్టుబడులకు ఉండే అవకాశం ఇవన్నీ కూడా బహుళ శక్తులు పోటీ పడే రంగంగా మార్చాయి. ముఖ్యంగా చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో హంబంటోటా పోర్టు వంటి ప్రాజెక్టులు ప్రాంతీయ శక్తి సమతుల్యతను మార్చాయి. ఈ నేపథ్యంలో భారత్ ఇచ్చిన మానవతా సహాయం కేవలం దయాదాక్షిణ్య చర్య కాకుండా, భూభౌగోళిక రాజకీయాల్లో తన స్థానం పటిష్టం చేసుకునే కీలక నిర్ణయంగా పరిగణించాలి. ప్రాంతీయ సహకారం పరంగా చూస్తే, భారత్ చేపట్టిన ఈ చర్య ద్వైపాక్షిక మరియు బహుళపాక్షిక సంబంధాలపై ప్రగాఢ ప్రభావం చూపుతుంది. "నైబర్హుడ్ ఫస్ట్" విధానపత్రంలో భారత్ ప్రస్తావించే ప్రధాన సూత్రం పొరుగుదేశాల స్థిరత్వం భారత భద్రతకు అనుసంధానమైందని ఈ సంఘటన ద్వారా మరింత బలపడింది. శ్రీలంకలో ప్రజాస్వామ్య వ్యవస్థ స్థిరంగా ఉండటం, ఆర్థిక పునర్వ్యవస్థీకరణ సాఫీగా జరగడం భారత ప్రయోజనాలను కూడా రక్షించే అంశం. సముద్ర మార్గాల్లో ఇండో పసిఫిక్ భద్రతను పటిష్టం చేయాలంటే శ్రీలంక వంటి దేశాలతో సహకారం విస్తరించాల్సిన అవసరం ఉంది. ఇక ప్రజాభిప్రాయ పరంగా చూస్తే, ఈ సహాయం భారతదేశంపై శ్రీలంక ప్రజల్లో సానుకూలతను పెంచుతోంది. గతంలో 2004 సునామీ సమయంలోనూ భారత్ అందించిన అత్యవసర సహాయం రెండు దేశాల మధ్య బలమైన నమ్మకాన్ని నిర్మించింది. ఇప్పుడు పంపిన ఈ సహాయ ప్యాకేజీలు ఆ సంబంధానికి మరింత బలాన్ని కల్పిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు, సాంస్కృతిక మార్పిడి, రక్షణ సహకారం ఇవన్నీ కూడా ఈ నమ్మకాన్ని ఆధారంగా చేసుకొని ముందుకు సాగుతాయి. ఎదురువైపు నుండి చూస్తే, ఈ సహాయం భారత్‌కు కూడా లాభదాయకమే. దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం లేకపోతే భారత వాణిజ్యం, సముద్ర రవాణా, భద్రత తీవ్రంగా ప్రభావితమవుతాయి. శ్రీలంక రాజకీయాలు అస్థిరంగా మారితే, విదేశీ శక్తులు ఆ ఖాళీని పూరించేందుకు ప్రయత్నించే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసి, సహాయం ద్వారా సంబంధాల బలపర్చడం ఒక దూరదృష్టి కలిగిన విదేశాంగ వ్యూహం. చివరగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న జియోపాలిటికల్ ఒత్తిళ్ల మధ్య, భారత్ చేపట్టిన ఈ మానవతా చర్య ఒక సందేశం ఇస్తోంది వికసిస్తున్న ప్రపంచంలో బాధ్యతాయుత శక్తిగా భారత్ తన పాత్రను మరువలేదని. పొరుగుదేశాల సమస్యలను తమ సమస్యలుగా భావించే దేశమే నిజమైన ప్రాంతీయ నాయకుడని భారత్ మళ్లీ నిరూపించింది. ఈ చర్య దక్షిణాసియా భవిష్యత్తులో శాంతి, స్థిరత్వం, సహకారం వంటి విలువలకు పునాది వేస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.శ్రీలంక కోసం భారత్ అత్యవసర మానవతా సహాయాన్ని పంపించడం కేవలం ఒక పరిపాలనా చర్య కాదుబీ భారత విదేశాంగ విధానంలోని మూడు ప్రధాన కోణాలను మానవతా బాధ్యత, ప్రాంతీయ భద్రత, జియోపాలిటికల్ సమతుల్యత ఒక్కేసారి ప్రతిబింబించే మహత్తర నిర్ణయం. భారత వాయుసేన సి%-%130 జే విమానంలో సుమారు 12 టన్నుల అత్యవసర సరఫరాల రాకతో కోలంబో అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి భారత మిత్రత్వానికి సాక్షిగా నిలిచింది. శ్రీలంకలో ఆర్థిక పునరుద్ధరణ ఇంకా పూర్తిస్థాయిలో సాగని సమయంలో, ఈ సహాయం ఆ దేశానికి ప్రాణదాయక మద్దతుగా మారింది. శ్రీలంక గత కొన్నేళు ్లగా ఆర్థిక అస్థిరత, ఇంధన కొరత, ఆహార సంక్షోభం, సామాజిక అశాంతి ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతదేశం ఇంత వేగంగా, సమగ్రంగా స్పందించడం మానవతా విలువలతో పాటు, దక్షిణాసియా ప్రాంత కేంద్రీకరణలో భారత్ తన నాయకత్వాన్ని కొనసాగించాలన్న ఓ స్పష్టమైన ధృక్పథాన్ని సూచిస్తుంది. టెంట్లు, దుప్పట్లు, వైద్య రసదులు, ఆహార ప్యాకెట్లు వంటి సహాయం కేవలం విపత్తు నిర్వహణకే పరిమితం కాకుండా, శ్రీలంక ప్రజల్లో భారతంపై నమ్మకాన్ని బలోపేతం చేసే ముఖ్య అంశంగా మారింది. దక్షిణాసియా రాజకీయాల్లో శ్రీలంక ఒక కీలక స్థానాన్ని కలిగి ఉంది. భారత మహాసముద్రంలో వ్యూహాత్మకంగా ఉన్న ఆ దేశం, పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థ, విదేశీ పెట్టుబడులకు ఉండే అవకాశం ఇవన్నీ కూడా బహుళ శక్తులు పోటీ పడే రంగంగా మార్చాయి. ముఖ్యంగా చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో హంబంటోటా పోర్టు వంటి ప్రాజెక్టులు ప్రాంతీయ శక్తి సమతుల్యతను మార్చాయి. ఈ నేపథ్యంలో భారత్ ఇచ్చిన మానవతా సహాయం కేవలం దయాదాక్షిణ్య చర్య కాకుండా, భూభౌగోళిక రాజకీయాల్లో తన స్థానం పటిష్టం చేసుకునే కీలక నిర్ణయంగా పరిగణించాలి. ప్రాంతీయ సహకారం పరంగా చూస్తే, భారత్ చేపట్టిన ఈ చర్య ద్వైపాక్షిక మరియు బహుళపాక్షిక సంబంధాలపై ప్రగాఢ ప్రభావం చూపుతుంది. "నైబర్హుడ్ ఫస్ట్" విధానపత్రంలో భారత్ ప్రస్తావించే ప్రధాన సూత్రం పొరుగుదేశాల స్థిరత్వం భారత భద్రతకు అనుసంధానమైందని ఈ సంఘటన ద్వారా మరింత బలపడింది. శ్రీలంకలో ప్రజాస్వామ్య వ్యవస్థ స్థిరంగా ఉండటం, ఆర్థిక పునర్వ్యవస్థీకరణ సాఫీగా జరగడం భారత ప్రయోజనాలను కూడా రక్షించే అంశం. సముద్ర మార్గాల్లో ఇండో పసిఫిక్ భద్రతను పటిష్టం చేయాలంటే శ్రీలంక వంటి దేశాలతో సహకారం విస్తరించాల్సిన అవసరం ఉంది. ఇక ప్రజాభిప్రాయ పరంగా చూస్తే, ఈ సహాయం భారతదేశంపై శ్రీలంక ప్రజల్లో సానుకూలతను పెంచుతోంది. గతంలో 2004 సునామీ సమయంలోనూ భారత్ అందించిన అత్యవసర సహాయం రెండు దేశాల మధ్య బలమైన నమ్మకాన్ని నిర్మించింది. ఇప్పుడు పంపిన ఈ సహాయ ప్యాకేజీలు ఆ సంబంధానికి మరింత బలాన్ని కల్పిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు, సాంస్కృతిక మార్పిడి, రక్షణ సహకారం ఇవన్నీ కూడా ఈ నమ్మకాన్ని ఆధారంగా చేసుకొని ముందుకు సాగుతాయి.

## కేంద్ర మంత్రికి ఎంపీ బస్తిపాటి వినతి



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి,బోయ కమ్యూనిటీని కేంద్ర ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ను కోరారు. ఢిల్లీలో పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంటులోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు వాల్మీకి,బోయ కమ్యూనిటీ అనేక దశాబ్దాలుగా సామాజికంగా, ఆర్థికంగా , విద్యాపరంగా వెనుకబడినప్పటికీ, కేంద్ర షెడ్యూల్డ్ తెగల ఎస్టీ జాబితా వెలుపలనే ఉన్నారని, కొన్ని ప్రాంతాలలో ఎస్సీ, మరికొన్నింటిలో ఓ.బీ.సి పరిమిత సంఖ్యలో ఏజెన్సీ ప్రాంతాలలో మాత్రమే ఎస్టీ లు గా వర్గీ కరించబడు తున్నారన్నారు. దీంతో ఏకరీతి గుర్తింపు లేకపోవడం వల్ల ఈ కమ్యూనిటీ సమాజంలో గౌరవప్రదమైన ఉనికిని కోల్పోయిందన్నారు. 1961లోనే భారతదేశ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారని, 2017లో సత్యపాల్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో సహా నిపుణుల కమిటీల నివేదికల ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించిందని గుర్తు చేశారు.

## ఉద్యమంలో భాగస్వాములు కావాలి

మనగళం, మంత్రాలయం : ఆదోని జిల్లా సాధనకు డిసెంబర్ 12వ తేదీ నుంచి చేపట్టనున్న రిలే నిరాహార దీక్షకు మంత్రాలయం నియోజకవర్గంలో ఉండే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి, యువజన సంఘాలు భాగస్వాములు కావాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం తాలూకా కన్వీనర్ రామతీర్థం అమరేష్ పిలుపునిచ్చారు. వెనుకుబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకు అతీంతంగా ప్రతిఒక్కరూ ఐకమత్యంగా ఆదోని జిల్లా సాధనకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



మనగళం, ఆదోని : ఆదోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమ%శీ% గురించి, వారి సమస్యలను ఆరా తీశారు. సిబ్బందికి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట ఆదోని డీఎస్పీ హేమలత, డీసీఆర్ బి సీఐ గుణశేఖర్ బాబు, ఆదోని ఒకటవ పట్టణ సీఐ శ్రీరామ్ , ఎస్సై సమీర్ బాషా తదితరులు ఉన్నారు.

## బాధిత రైతులకు న్యాయం చేయండి



మనగళం, ఓర్వకల్లు : ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి న్యాయం చేయాలని భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి నాగన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని మీది వేముల గ్రామ రైతులతో కలిసి ఆయన ఆర్టీవో సందీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన బోరుబావులకు అతి తక్కువ నష్టపరిహారం రూ. 20 వేలు మొదలుకొని రూ. 1లక్ష వరకు ప్రతిపాదనలు పంపారని, ఇది రైతులకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల కాలం నాటి నుండి బోరుబావులు తొవ్వుకొని రెండు పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, వారికి ఈ భూములు పోతే వారి జీవనాధారమే కోల్పోతారన్నారు. అలాంటి వెనకబడిన దళిత ఇతర రైతులకు తక్కువ నష్టపరిహారం ప్రతిపాదనలు పంపడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోరుబావులకు ఒక్కో రైతుకు కనీసం 4 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ఇంకా మిగిలిపోయిన రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ గ్రామ నాయకులు రవికుమార్ ఎల్లయ్య స్వాములు దస్తగిరి అయ్యన్న సుబ్బమ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బోయ కమ్యూనిటీ ని ఎస్టీ జాబితాలో చేర్చండి

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకి/బోయ కమ్యూనిటీ ని కేంద్ర ఎస్టీ జాబితాలో చేర్చాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో భాగంగా జీరో అవర్ లో ఆయన మాట్లాడారు. వాల్మీకి, బోయ కమ్యూనిటీ ప్రజలు దశాబ్దాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడినప్పటికీ, కేంద్ర షెడ్యూల్డ్ తెగల ఎస్టీ జాబితా వెలుపలనే ఉన్నారన్నారు. కొన్ని ప్రాంతాలలో ఎస్సీ, మరికొన్నింటిలో ఓ.బీ.సి, పరిమిత సంఖ్యలో ఏజెన్సీ ప్రాంతాలలో మాత్రమే వర్గీకరించబదితున్నారని, దీంతో ఏకరీతి గుర్తింపు లేకపోవడం వల్ల సమాజం గౌరవప్రదమైన ఉనికిని ఈ కమ్యూనిటీ కోల్పోయిందన్నారు. 1961లోనే భారతదేశ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారని, 2017లో సత్యపాల్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో సహా నిపుణుల కమిటీల నివేదికల ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి, వాల్మీకి,బోయ సమాజాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని భారత ప్రభుత్వాన్ని కోరాయన్నారు. అయితే ఈ బలమైన సిఫార్సులు ఉన్నప్పటికీ, ఆ డిమాండ్ ఇంకా కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా, ఆ సమాజం తీవ్రమైన ప్రతికూలతలను ఎదుర్కొంటోందన్నారు.

## భారత్–అమెరికా వాణిజ్య చర్చలు వేగం..

మన గళం : భారత్ – అమెరికా వాణిజ్య చర్చలు నెలలుగా కొనసాగుతున్నాయి. సుంకాలు, మార్కెట్ యాక్సెస్, వ్యవసాయ ఉత్పత్తుల వంటి కీలక అంశాల్లో రెండు దేశాలు ఉమ్మడి నిర్ణయానికి రావడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, ఒప్పందం ఇంకా తుది దశకు చేరలేదు. ఈ నేపథ్యంలో వాషింగ్టన్‌లో జరిగిన సెనేట్ అప్రోప్రియేషన్స్ సబ్ కమిటీ సమావేశంలో అమెరికా ట్రేడ్ ప్రతినిధి జేమీసన్ గ్రీర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. గ్రీర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ట్రేడ్ డీల్‌లో భాగంగా భారత్ ఇప్పటివరకు అమెరికా ఎప్పుడూ పొందని స్థాయి ఆఫర్లు ఇస్తోందని, వాటి విలువ, ప్రయోజనాలు చాలా కీలకమని పేర్కొన్నారు. కొన్ని రంగాల్లో భారత ప్రభుత్వ సహకారం అత్యంత ప్రాముఖ్యంగా కనిపిస్తోందని అన్నారు. అదే సమయంలో కొన్ని పంటలు, మాంసం, వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో భారత్ నుంచి కొంత వ్యతిరేకత కనిపిస్తోందని గ్రీర్ వెల్లడించారు. ఇవి అమెరికా కోరుతున్న ముఖ్యమైన మార్కెట్ యాక్సెస్ అంశాలు కావడంతో చర్చలు మరింత సున్నితమైన దశలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. సాగుతున్నాయి అని పేర్కొన్నారు. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకూ లాభం చేకూరే విధంగా పలు రంగాల్లో పరస్పర అవగాహన పెరుగుతోందని తెలిపారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గ 25వ సిల్వర్ జూబిలీ సెమీ క్రిస్మస్ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



మన గళం పెద్ద దోర్నాల : గురువారం దోర్నాల పట్టణంలోని భారత్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న క్రీస్తు సంఘం భవనం ఆవరణలో యర్రగొండపాలెం పట్టణం ఎన్జీవో కాలనీలో డిసెంబర్ 15న జరుగనున్న 25వ సిల్వర్ జూబిలీ సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకలు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్నాయి. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చాట్ల గంగయ్య, దోర్నాల మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు సింగ ఏసు దానము, మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు పూర్ణకంటి జేమ్స్, ఏఐసీసీ అధ్యక్షుడు యలకపాటి ప్రేమన్న, మండల యూనియన్ జాయింట్ సెక్రటరీ యలకపాటి రంజిత్ రాజు, క్రీస్తు సంఘం డైరెక్టర్ సింగ రాజేష్, చట్ల రాజు తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

# మీ దగ్గర క్రెడిట్ కార్డ్ ఉందా?




హైదరాబాద్ , డిసెంబర్ 11 , మన గళం : క్రెడిట్ కార్డు వినియోగం పెరుగుతున్న కొద్దీ మోసాల సంఖ్య కూడా భారీగా పెరిగిపోతుండటంతో నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ విభాగం స్పష్టంగా హెచ్చరించింది. ఫిషింగ్ లింకులు, నకిలీ వ్యాపారి సైట్లు, కార్డు క్లోనింగ్, యుపిఐ - క్యూ ఆర్ కోడ్ మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, రివార్డ్ పాయింట్ పేరుతో జరుగు మోసాలు భారీగా నమోదవుతున్నాయి. ఇటీవలి కాలంలో బ్యాంకు ఉద్యోగుల పేరుతో కాల్ చేసి క్రెడిట్ లిమిట్ పెంచుతామంటూ మోసం చేయడం, రీఫండ్ ఇస్తామని చెప్పి నకిలీ యాప్‌లు డౌన్‌లోడ్ చేయించుకోవడం, మార్కెట్లో తిరుగుతున్న నకిలీ %ఞూాఖ%ల ద్వారా మొబైల్‌లో మాల్వేర్ ఇన్‌స్టాల్ చేయించడం వంటి ఘటనలు పెరిగాయి. అంతేకాదు, ఎటిఎంల వద్ద కార్డు స్కిమ్మింగ్ ద్వారా కార్డు సమాచారాన్ని దొంగిలించడం, సిమ్ స్వాప్ చేసి బాధితుడి మొబైల్ నంబరుపై ఆధిపత్యం సంపాదించి లను పదిలపరుచుకోవడం వంటి మోసాలు కూడా అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో కార్డు యజమానులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు కనిపించగానే సంబంధిత బ్యాంకు అధికారిక హెల్ప్‌లైన్‌ను మాత్రమే సంప్రదించాలని, ఇంటర్నెట్‌లో కనిపించే నకిలీ నంబర్లను నమ్మరాదని హెచ్చరించారు. పిన్, సీవీవీ, కార్డు నంబర్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోవద్దని, బ్యాంకులు కూడా ఈ వివరాలు ఎప్పుడూ అడగవని తెలిపారు. రీఫండ్ ఇస్తామని చెప్పి యాప్ డౌన్‌లోడ్ చేయమని ఒత్తిడి చేసే కాల్స్‌ను వెంటనే నిలిపివేయాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయరాదని సూచించారు. అకౌంట్ స్టేట్మెంట్‌ను తరచూ పరిశీలించి, అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ అధికారులు విజ్ఞప్తి చేశారు. సిమ్ స్వాప్ అనుమానం ఉన్నప్పుడు మొబైల్ సేవాపరుడిని వెంటనే సంప్రదించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మోసానికి గురైన వెంటనే 1930 నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, లేదా వెబ్‌సైటులో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. నగర ప్రజలకు తాజా సైబర్ భద్రతా వివరాలను అందించేందుకు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలను ఫాలో అవ్వాలని సిటీ పోలీస్ విజ్ఞప్తి చేసింది.

# కేటీఎంకి కొత్త పవర్ బాంబ్..

హైదరాబాద్ , డిసెంబర్ 11 , మన గళం : పవర్‌కు, పనితీరికే కొత్త నిర్వచనాలు ఇస్తూ వస్తున్న కేటీఎం, ఇప్పుడు తిరిగి బైక్ ప్రేమికుల హృదయాలను గెలుచుకునేందుకు సిద్ధమైంది. ఇప్పటికే మార్కెట్లో తనదైన ముద్ర వేసుకున్న 1390 సూపర్ డ్యూక్ ఆర్ తర్వాత, మరింత అప్‌గ్రేడ్ టెక్నాలజీతో, తేలికైన బాడీతో, ప్రీమియం ఫీచర్లతో కూడిన లిమిటెడ్ ఎడిషన్ 1390 సూపర్ డ్యూక్ ఆర్ఆర్ మోడల్‌ను కంపెనీ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది.

యూరోప్ హోమోలగేషన్ పత్రాల్లో ఈ మోడల్ వివరాలు బయటపడటంతో, బైక్ ప్రియుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ప్రత్యేకంగా బరువు తగ్గించడం, హ్యాండ్లింగ్ మెరుగుపరచడం, రేసింగ్ స్థాయి సస్పెన్షన్ అమర్చడం వంటి అంశాలు ఈ మోడల్‌ను స్టాండర్డ్ వెర్షన్ కంటే మరింత శక్తివంతంగా మార్చనున్నాయి.

కొత్త సూపర్ డ్యూక్ ఆర్ఆర్లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి

స్టాండర్డ్ మోడల్ బరువు 467 పౌండ్లు, ఆర్ఆర్ మోడల్ బరువు మాత్రం 450 పౌండ్లు మాత్రమే.

ఇంజిన్ ముందురూపమే 1350 సీసీ వీ%-%ట్విన్,

10,000 ఆర్‌పిఎం వద్ద 188 హెచ్‌పి,

8,000 ఆర్‌పిఎం వద్ద 107 పౌండ్%-%ఫీట్ టార్క్,

టైటానియం అక్రపోవిచ్ మఫ్లర్,

17 మిల్లీమీటర్లు వెడల్పైన కొత్త హ్యాండిల్‌బార్,

డబ్ల్యుపి ఏపెక్స్ ప్రో అధునాతన సస్పెన్షన్ అమర్చే అవకాశం.

స్టాండర్డ్ వెర్షన్ కంటే ఈ మోడల్ ధర ఎక్కువ ఉండటం ఖాయం. ముందుగా ఈ బైక్‌ను ఐసిమా 2025లో ఆవిష్కరించాలని భావించగా, ఆర్థిక ప్రణాళికల మార్పులు వల్ల విడుదల తేదీని మార్చినట్లు సమాచారం. కంపెనీ అధికారిక ప్రకటన మాత్రం త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. కేటీఎం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ మోడల్, మార్కెట్లోకి వచ్చిన వెంటనే సూపర్‌నేకెడ్ బైక్ సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయడం ఖాయం.

# లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబయి , డిసెంబర్ 11 ,మన గళం : దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం మంచి లాభాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. వరుసగా మూడు రోజులుగా పడిపోయిన సూచీలకు ఈరోజు బలమైన బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన నిర్ణయం ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచడంతో కొనుగోళ్లు పెరిగి సూచీలు ఎగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 426.86 పాయింట్లు పెరిగి 84,818.13 వద్ద నిలవగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 140.55 పాయింట్లు పెరిగి 25,898.55 వద్ద ముగిసింది. అమెరికా వడ్డీ రేట్ల కోతతో పాటు యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్ తగ్గడం దేశీయ మార్కెట్లలో విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆందోళనలను తగ్గించింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా షేర్లు రెండు-అర శాతం వరకు లాభపడి సూచీకి బలం చేకూర్చాయి. మరోవైపు ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, పవర్ గ్రిడ్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ మాత్రం స్వల్ప నష్టాలతో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్, ఆటో సూచీలు 1 శాతం పైగా లాభపడగా, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలలో కూడా కొనుగోళ్లు బలంగా కనిపించాయి. మీడియా, ఆయిల్ - గ్యాస్ సూచీలు మాత్రం స్వల్ప నష్టాలను నమోదు చేశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ఒక శాతానికి పైగా లాభపడి మార్కెట్ మొత్తం పాజిటివ్ మూడ్‌లో ముగిసింది.

# ఈ ప్రయాణికులకు టోల్ ప్లాజా ఫీజు ఉచితం



న్యూఢిల్లీ , డిసెంబర్ 11 , మన గళం : దేశంలోని జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలకు సాధారణంగా ప్రతి టోల్ ప్లాజా వద్ద చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే అందరికీ తెలియని ఒక ముఖ్యమైన మినహాయింపును జాతీయ రహదారుల అథారిటీ అందిస్తోంది. టోల్ ప్లాజా పరిధిలో నివసించే వేలాది మంది ప్రయాణికులకు ఈ సౌకర్యం పెద్ద ఉపశమనంగా మారుతోంది. టోల్ ప్లాజా నుండి 20 కి.మీ పరిధిలో నివసించే వారికి టోల్ ఫీజు పూర్తిగా ఉచితం. తమ నివాస చిరునామా ఈ పరిధిలో ఉందని ఆధార్, ఓటర్ కార్డు, కరెంట్ బిల్లు వంటి పత్రాలతో నిర్ధారిస్తే వెంటనే ఈ మినహాయింపు వర్తిస్తుంది. స్థానికులు ప్రతిరోజూ చేసే ప్రయాణాలకు భారం తగ్గించేందుకు ఈ నిబంధనను ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. డిజిటల్ టోల్ విధానంలో భాగంగా ట్రాకింగ్ విధానం అమలులోకి వస్తుండగా, 'పే యాస్ యు యూజ్' పద్ధతిలో స్థానికులకు స్వయంచాలకంగా మినహాయింపు వర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక స్థానికులే కాకుండా కొన్ని ప్రత్యేక వర్గాల వాహనాలకు కూడా టోల్ పూర్తిగా మాఫీ చేశారు. ముఖ్యంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ వాహనాలు, పోలీసు వాహనాలు, అంబులెన్సులు, అగ్నిమాపక దళ వాహనాలు, సైన్యం-నౌకాదళం-వైమానిక దళ వాహనాలు, ఎన్‌డీఆర్ఎఫ్ సహాయక వాహనాలు వంటి అత్యవసర సేవలకి టోల్ వద్ద ఎలాంటి అడ్డంకి ఉండదు. అత్యవసర సమయంలో సమయం వృథా కాకుండా ఉండడానికే ఈ మినహాయింపులు కీలకంగా అమలు చేస్తున్నారు.

# ఎయిర్‌టెల్ - జియోతో స్టార్‌లింక్ పోటీ కష్టమేనా?




న్యూఢిల్లీ , డిసెంబర్ 11 , మన గళం : భారత బ్రాడ్‌బ్యాండ్ రంగంలో మరో పెద్ద పోటీకి రంగం సిద్ధమైంది. ఎలోన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ భారత్‌లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉపగ్రహాల ద్వారా అధిక వేగం ఇంటర్నెట్‌ను అందించే ఈ సేవపై ప్రజల్లో విపరీతమైన ఆసక్తి ఉన్నప్పటికీ, దాని ధరలు మాత్రం పెద్ద చర్చకు కారణమయ్యాయి. స్టార్‌లింక్ భారత రిటైల్ కస్టమర్లకు నెలకు రూ.2,500%-%3,500 మధ్య ఛార్జీలు ఉండవచ్చనే సూచనలు ఉన్నాయి. ఇది గృహ వినియోగదారుల దృష్టిలో చాలా ఎక్కువ. ఇటీవలి కాలంలో వారి వెబ్‌సైట్‌లో పొరపాటున నెలసరి ధర రూ.8,600 అని కనిపించడం మరింత చర్చకు దారితీసింది. మొదటి నెల హార్డ్‌వేర్ కిట్ ధరతో కలిపి మొత్తం ఖర్చు దాదాపు రూ.42,600 చేరుతుందని గత అంచనాలు చూపాయి.

భారత మార్కెట్లో మాత్రం చిత్రం పూర్తిగా భిన్నం. రిలయన్స్ జియో రూ.399కు 30 %వీఎజూం% వేగంతో 3.3 %ఐదీ% డేటా అందిస్తుండగా, రూ.888 ప్లాన్‌లో 15 ఓటీటీ సేవలు కూడా ఉచితం. ఎయిర్‌టెల్ రూ.499కు అపరిమిత డేటాతో 40 %వీఎజూం% ఇస్తోంది. దీంతో ధరల విషయంలో స్టార్‌లింక్‌కు జియో, ఎయిర్‌టెల్‌తో పోటీ చాలా కష్టం. అయినా కూడా స్టార్‌లింక్‌కు భారత్‌లో విశాలమైన అవకాశాలున్నాయి. ముఖ్యంగా పర్వత ప్రాంతాలు, దూర గ్రామాలు, అడవులు, సైనిక ప్రాంతాలు వంటి చోట్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం కష్టతరం. అక్కడ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ గొప్ప ప్రత్యామ్నాయకం అవుతుంది. పట్టణాల్లో ఫైబర్ సేవలు తక్కువ ధరలో విస్తృతంగా అందుబాటులో ఉన్నా, గ్రామీణ భారతానికి స్టార్‌లింక్ అభివృద్ధి, కనెక్టివిటీ విషయంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

అందువల్ల స్టార్‌లింక్ భారత మార్కెట్లోకి వస్తోంది కానీ, అది అదనపు సేవ మాత్రమే. జియో%-%ఎయిర్‌టెల్ ఆధిపత్యం కొనసాగుతుండగా, ఈ కొత్త సేవ ప్రత్యేక ప్రాంతాల్లో మాత్రమే ప్రభావం చూపే అవకాశముంది.

# పీఎఫ్ ఖాతా ఉంటే అదనంగా ఉచితంగా ?7 లక్షల భద్రత!




న్యూఢిల్లీ , డిసెంబర్ 11 , మన గళం : భారతదేశంలో లక్షలాది మంది ఉద్యోగులు ప్రతి నెలా తమ పీఎఫ్ ఖాతాలో డబ్బు జమ చేస్తుంటారు. చాలామంది పీఎఫ్ అంటే పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తం, పెన్షన్ ప్రయోజనాలు మాత్రమే అనుకుంటారు. కానీ పీఎఫ్ సభ్యులకు ఏ రూపాయి కూడా చెల్లించకుండా ?7 లక్షల వరకు ఉచిత జీవిత బీమా లభిస్తుందనే విషయాన్ని చాలా మందికి తెలియదు. ఇది ఈడీఎల్ఐ పథకం కింద వచ్చే కీలకమైన ప్రయోజనం. ఈడీఎల్ఐ అంటే ఉద్యోగి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం. ఎవరికైతే పీఎఫ్ ఖాతాలో నెలవారీ నిధులు చేరతాయో, వారు ఆటోమేటిక్‌గా ఈ బీమా కవరేజీలోకి వస్తారు. కొత్తగా ఫారమ్ పూరించాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ అవసరం లేదు. ప్రీమియం చెల్లించాల్సిన పనిలేదు. ఉద్యోగి జీతంలో ఒక పైసా కూడా తగ్గించకుండా కంపెన్టీ ప్రతి నెలా ఈడీఎల్ఐకి కావాల్సిన శాతం చెల్లిస్తుంది. బేసిక్, డియర్నెస్ అలవెన్స్ కలిపిన మొత్తంలో 0.5 శాతాన్ని కంపెనీ భరిస్తుంది. ఉద్యోగి పనిచేస్తున్నంతకాలం ఈ బీమా వర్తిస్తుంది. మరణం ఏ ప్రదేశంలో జరిగినా కుటుంబానికి ఈ కవరేజి అందుతుంది. ఆర్థికంగా కష్టసమయంలో ఈ మొత్తం కుటుంబానికి గొప్ప భరోసా అవుతుంది. ఉద్యోగి చివరి 12 నెలల జీతం, పీఎఫ్ చందాలు బీమా మొత్తాన్ని నిర్ణయించే ప్రధాన ఆధారాలు. జీతం, బ్యాలెన్స్ ఎక్కువగా ఉంటే బీమా కవర్ కూడా గరిష్టానికి చేరుతుంది. పీఎఫ్ సభ్యులకు ఇది చాలా పెద్ద రక్షణ. అదనపు ఖర్చు లేకుండా లభించే ఈ ప్రయోజనం, కోట్లాది కుటుంబాలకు పెద్ద ఆశ్రయం అవుతోంది. అందిస్తున్న ఈ బీమా భారత్‌లో ఉద్యోగుల కోసం అమలులో ఉన్న అత్యంత విలువైన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచింది.

# అమెజాన్ భారీ ప్రకటన..

న్యూఢిల్లీ , డిసెంబర్ 11 , మన గళం : ప్రపంచవ్యాప్తంగా పునర్వ్యవస్థీకరణ పేరిట వేలాది మంది ఉద్యోగులను తొలగించినప్పటికీ, భారత మార్కెట్‌పై అమెజాన్ నమ్మకం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేసింది. ఇప్పటికే దేశంలో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టిన ఈ అమెరికా దిగ్గజం, ఇకపై మరింత వేగంతో విస్తరించనున్నట్లు ప్రకటించింది.

న్యూఢిల్లీలో జరిగిన వార్షిక సంభవ్ సమ్మిట్‌లో అమెజాన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. అదనంగా 35 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 2030 నాటికి భారత్‌లో 10 లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తామని అధికార ప్రతినిధులు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా 14 వేల మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించిన నేపథ్యంలో, భారత్‌ను తమ భవిష్యత్ వికాస కేంద్రంగా ఎంచుకున్నట్లు ఈ ప్రకటన స్పష్టంగా చూపిస్తోంది.

అమెజాన్ ఇప్పటిదాకా నిర్మించిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, డెలివరీ స్టేషన్లు, రవాణా నెట్‌వర్క్‌లు, క్లౌడ్ మౌలిక వేదిక కలిసి భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు పునాది అయి నిలుస్తున్నాయి. తాజాగా విడుదలైన ఒక ఆర్థిక నివేదిక ప్రకారం, అమెజాన్ భారత్‌లో ప్రస్తుతం 2.8 మిలియన్ ఉద్యోగాలకు ప్రత్యక్ష, పరోక్ష, కాలానుగుణ మద్దతు అందిస్తున్నట్లు వెల్లడైంది.

భారత్‌లో అమెజాన్ విస్తరణ దిశ ఇలా కొనసాగుతోంది

దేశీయ చిన్న వ్యాపారాలకు ఆధునిక కృత్రిమ మేధ సాయాన్ని అందించడం, 2030 నాటికి దేశం నుంచి ఇ- కామర్స్ ఎగుమతులను 80 బిలియన్ డాలర్లకు పెంచడం, ప్రభుత్వ పాఠశాలలలో నాలుగు మిలియన్ విద్యార్థులకు ఆధారిత విద్య అందించడం వంటి ప్రణాళికలతో ముందుకు సాగుతోంది.

భారీ లేఆఫ్స్ నేపథ్యంలో వచ్చిన ఈ ప్రకటన, ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించడమే కాకుండా భారత యువతకు పెద్ద ఆశాజనక సంకేతంగా మారింది.

# అఖండ 2 - రిలీజ్‌కు గంటల ముందు 'శివ శివా' సాంగ్ విడుదల....



హైదరాబాద్ - డిసెంబర్ 11 - మనగళం, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ %-% మాస్ మాస్ట్రో బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన అఖండ 2, గురువారం రాత్రి ప్రీమియర్లతో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. విడుదలకు కొద్ది గంటల ముందు మూవీ టీం వరుసగా సర్‌ప్రైజులు ఇస్తూ అంచనాలను ఆకాశానికెత్తుతోంది. బుధవారం వచ్చిన ప్రత్యేక టీజర్‌కి ప్రేక్షకులు ఉత్సాహంతో స్పందిస్తుండగానే, తాజాగా రిలీజ్ చేసిన 'శివ శివా' ఎమోషనల్ సాంగ్ అభిమానుల హృదయాలను హత్తుకుంటోంది.

"ప్రాణం పోసిన శంకరుడాడే చోట%ొ% కట్టిన పుణ్యం కట్టెలపాలుకు సిద్ధం చేసే ఆటేరా%ొ%" అంటూ కనకవ్వ, శ్రుతి రంజనీ ఆలపించిన ఈ గీతం శివతత్త్వానికి, తల్లి%-%కొడుకుల అనుబంధానికి అనుభూతి నింపేలా సాగుతోంది. కల్యాణ్ చక్రవర్తి రాసిన హృదయాన్ని తాకే పదాలు, తమన్ అందించిన సంగీతం%ొ% ఇవన్నీ కలసి పాటకు ఆధ్యాత్మిక మాస్ వైబ్‌ను తీసుకొచ్చాయి. సోషల్ మీడియాలో అభిమానులు ఈ పాటను అఖండ ఫ్రాంచైజ్‌కు చిహ్నమైన శివసత్త్వాన్ని మళ్లీ గుర్తుచేసిందని ప్రశంసిస్తున్నారు. "ఓం శివ శివ ఓం శివ శివ స్వస్తి భవతు%ొ%" అన్న పల్లవి వినగానే మొదటి భాగంలో బాలయ్య చూపిన ఆధ్యాత్మిక గర్జన మళ్లీ గుర్తుకు వస్తోందంటూ నెటిజెన్లు రాస్తున్నారు.

ఇదిలా ఉంటే, అఖండ 2 గురువారం రాత్రి ప్రీమియర్లకు సిద్ధమవుతున్న వేళ హైకోర్టు కీలక నిర్ణయం వెలువరించింది. ఈరోజు ప్రీమియర్ షోలకు పెంచిన టికెట్ ధరలను అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. నిర్మాణ సంస్థ, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసింది. అంతేకాక, ప్రీమియర్ షోలకు ఇచ్చిన అనుమతినే రద్దు చేసినందున, తెలంగాణలో ఈ రాత్రి ప్రీమియర్ షోలు జరిగే అవకాశం లేకపోయినట్టే అయింది.

అఖండ 2 వాస్తవానికి డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా పలు కారణాల వల్ల వాయిదా పడింది. చివరకు డిసెంబర్ 12 విడుదలను ఖరారు చేసిన టీం, పాటలు, టీజర్లతో ప్రచారాన్ని ఉధృతం చేసింది. కానీ హైకోర్టు తాజా నిర్ణయంతో మూవీ రిలీజ్‌కు ముందు ఊహించని మలుపు వచ్చింది.

అయితే అభిమానుల్లో ఉత్సాహం మాత్రం మాత్రం తగ్గలేదు. 'శివ శివా' సాంగ్, అఖండ వైబ్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లిందని అందరూ ఒక్కసారిగా చెప్పుకుంటున్నారు.

# సమంత భర్త రాజ్ నిడిమోరు.. దర్శకుడు మాత్రమే కాదు



హైదరాబాద్ - డిసెంబర్ 11 - మనగళం, నటి సమంత వ్యక్తిగత జీవితం గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. డిసెంబర్ 1న ఆమె దర్శకుడు రాజ్ నిడిమోరుతో కోయంబత్తూరులో చాలా సన్నిహిత బంధువులు, స్నేహితుల సమక్షంలో సంప్రదాయ హిందూ రీతిలో వివాహం చేసుకుంది. కేవలం 30 మందితో జరిగిన ఈ వేడుకలో సమంత ఎరుపు బెనారసిలో మెరిసింది. రాజ్ నిడిమోరు సాధారణ కుర్తా%-%పైజామాలో కనువిందు చేశాడు.

వివాహం తర్వాత సోషల్ మీడియాలో "సమంత మతం మార్చుకుందా?" అనే చర్చ ఊపందుకుంది. హిందూ సంప్రదాయం ప్రకారం జరిగిన పెళ్లి కారణంగా కొన్ని వర్గాలు ఆమె హిందూ మతంలోకి మారిందని కామెంట్లు చేశాయి. అయితే సమంత లేదా ఆమె బృందం నుంచి ఈ విషయంపై ఎలాంటి ప్రకటన రాలేదు. సమంత గతంలో నాగచైతన్యతో వివాహం చేసుకున్నప్పుడు రెండు మతాల ప్రకారం పెళ్లి జరగడం గుర్తుంచుకోవాలి. ఇటీవలి కాలంలో ఆమె దేవాలయ దర్శనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్లే ఈ చర్చలు ఎక్కువయ్యాయి.

ఇక సమంత భర్త రాజ్ నిడిమోరు గురించి దర్శకుడే అని అందరికీ తెలుసు. కానీ ఆయనలో దాగిన మరో ప్రతిభ సింగింగ్ ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. తాజాగా రాజ్ పాడిన ఒక ఆధ్యాత్మిక పాటకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అతడి స్వరంలో ఉన్న నిష్ఠ, భక్తి ప్రేక్షకులను ఆకట్టుకుంటుండగా, నెటిజన్లు సరదాగా "మనోడు పాటతోనే సమంతను ఇంప్రెస్ చేశాడేమో!" అంటూ కామెంట్లు చేస్తున్నారు. తెలుగులో సంగీతానికి పెద్ద పేరు తెచ్చుకున్న సింగర్ శోభారాజ్ రాజ్‌కు చిన్నమ్మ అవుతారు. అందుకే రాజ్‌కు సంగీతం మీద మంచి పట్టు ఉండటం ఆశ్చర్యం కాదని అభిమానులు చెబుతున్నారు. దర్శకుడిగానే కాకుండా మంచి గాయకుడిగా కూడా ఆయన ప్రతిభ వెలుగులోకి రావడంతో, ఈ కొత్త కోణం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది.

సమంత రాజ్ జంట వివాహం, చుట్టూ తిరుగుతున్న అంచనాలు, రాజ్ గానం ఇలా అన్నీ కలిసి ఈ జంటను చర్చల్లో ఉంచుతున్నాయి.

## ప్రగతి గెలిచిన నాలుగు పతకాలపై ట్రోల్స్...



హైదరాబాద్ - డిసెంబర్ 11 - మనగళం, టాలీవుడ్‌లో తల్లి, అత్త, వదిన పాత్రలతో కుటుంబ భావోద్వేగాలకు దగ్గరైన నటి ప్రగతి, ఇటీవలి కాలంలో తెరపైన కనిపించకపోయినా మరో రంగంలో తన ప్రతిభను చూపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సినిమాలకు స్వల్ప విరామం తీసుకున్న ఆమె, పవర్‌లిఫ్టింగ్‌లో తన లక్ష్యాలను సాధించేందుకు అపార శ్రమ పెట్టి, ఇప్పుడు జాతీయ%-%అంతర్జాతీయ వేదికలపై పతకాలు ఏరేసుకుంటోంది. టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో పాల్గొన్న ప్రగతి... ఒక బంగారు, మూడు రజతాలతో మొత్తం నాలుగు పతకాలు గెలుచుకుంది. ఈ విజయంతో ఆమె పేరు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అభిమానులు, సినీ ప్రముఖులు, క్రీడాభిమానులు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. అయితే ప్రగతి విజయంలో ఆనందం పంచుకునే కొందరితో పాటు, గతంలా ఇప్పుడు కూడా ట్రోలింగ్ చేస్తూనే ఉన్నారు. ఆమె జిమ్‌లో తీసుకున్న ఫోటోలను చూసి కొందరు అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు మళ్లీ చర్చకు రావడంతో, ఆ విషయంపై సింగర్ చిన్మయి శ్రీపాద ఘాటుగా స్పందించింది. ఒక నెటిజన్ ప్రగతి గురించి ప్రశంసిస్తూ చేసిన పోస్ట్‌ను చూసిన చిన్మయి ఇలా స్పందించింది "ప్రగతి గారి ఫోటోలకు అసభ్యంగా కామెంట్లు చేసిన వారు జీవితంలో ఏమి సాధించారు? అలాంటి వారు ఏం సాధించలేరు కూడా. అమ్మాయిలు%ొ% మీరు ప్రగతి గారిలా స్ఫూర్తి పొందండి. మీపై వచ్చే చెడు మాటలను పక్కన పెట్టండి. అలాంటి మనుషుల ఇళ్లలోకి భవిష్యత్తులో అడుగుపెట్టకుండా జాగ్రత్తపడండి." చిన్మయి ఇచ్చిన ఈ గట్టి కౌంటర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రగతి సాధించిన విజయం, చిన్మయి చెప్పిన మాటలకు ఎన్నోమంది మద్దతు తెలుపుతున్నారు. పవర్‌లిఫ్టింగ్‌లో ఇలా ముందుకు సాగుతున్న ప్రగతి ఇప్పుడు మహిళలకు నిజమైన ఆదర్శంగా నిలుస్తోంది.

# మౌగ్లీ రిలీజ్ మార్పు అఖండ 2 ప్రభావం

హైదరాబాద్ - డిసెంబర్ 11 - మనగళం, బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం అఖండ 2 విడుదల వాయిదా పడటం చిన్న చిత్రాల విడుదలలపై కూడా ప్రభావం చూపిస్తోంది. ఇప్పటికే నందు నటించిన సైక్ సిద్ధార్థ చిత్రం విడుదల తేదీ మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే ప్రభావం యంగ్ హీరో రోషన్ కనకాల నటించిన కొత్త సినిమా మౌగ్లీపై కనిపించింది. కలర్ ఫోటో దర్శకుడు సందీప్ రాజ్ రూపొందిస్తున్న ఈ చిత్రం మొదట డిసెంబర్ 12న విడుదల కావాల్సి ఉంది. అయితే అదే తేదీన అఖండ 2 బరిలో నిలవడంతో థియేటర్ లభ్యత, కలెక్షన్లపై ఒత్తిడి పడే అవకాశం ఉండటంతో, చిత్రబృందం విడుదలను మార్చేసింది.

"మౌగ్లీ" చిత్రం ఇప్పుడు డిసెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఒక రోజు ఆలస్యంగా విడుదలవుతున్నప్పటికీ, ఈ నిర్ణయం సినిమాకు థియేటర్లలో మరింత సౌకర్యం కలిగిస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ప్రసిద్ధ యాంకర్ సుమ కనకాల తనయుడిగా సినీ రంగంలో అడుగుపెట్టిన రోషన్, ఈ చిత్రంతో తన కెరీర్‌లో మరొక మంచి విజయాన్ని అందుకోవాలని ఆశిస్తున్నాడు. దర్శకుడు సందీప్ రాజ్ ప్రత్యేకమైన కథా శైలితో తెరకెక్కించిన ఈ చిత్రం యువ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే ఆసక్తి పెరుగుతోంది.





# త్రివిక్రమ్ - వెంకటేశ్ కొత్త చిత్రానికి క్లాస్ టైటిల్

హైదరాబాద్ - డిసెంబర్ 11 - మనగళం, త్రివిక్రమ్ శ్రీనివాస్, వెంకటేశ్ కాంబినేషన్‌లో వస్తున్న కొత్త చిత్రానికి మేకర్స్ అధికారికంగా టైటిల్ ప్రకటించారు. ఈ సినిమాకు 'ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47' అనే సున్నితమైన ఫ్యామిలీ టచ్ ఉన్న పేరు ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు విడుదల చేసిన వెంకటేశ్ ఫస్ట్ లుక్ చిత్రానికి మరింత ఆకర్షణను తెచ్చింది. అందులో వెంకిమామ పూర్తిగా కుటుంబానికే అంకితమై ఉండే వ్యక్తిగా కనిపించాడు.

ఇంతకు ముందు ఈ కాంబోలో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలు ఫ్యామిలీ ఆడియెన్స్‌కి ఎంతగా నచ్చాయో తెలిసిందే. ఆ విజయాల జ్ఞాపకాలను మళ్లీ రేపుతూ ఇన్నాళ్ల తర్వాత ఈ జంట మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అంచనాలు హద్దులు మీరిస్తున్నాయి.

ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈరోజు నుంచే మొదలైంది. వెంకటేశ్ సరసన శ్రీనిధి శెట్టి నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# పెట్రోల్ పంప్ స్టేషన్ ను ప్రారంభించిన డీఐజీ





మనగళం, ఆదోని : ఆదోని రెండవ పట్టణ పోలీసుస్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన రక్షక్ ఫ్యూయల్ పెట్రోల్ పంప్ స్టేషన్ ను గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీ మీడియాతో మాట్లాడారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్ పి సి ఎల్ ఆయిల్ పంప్ స్టేషన్ ద్వారా వినియోగదారులైన ప్రజలకు ఎటువంటి కల్తీ లేని, నాణ్యమైన పెట్రోల్‌ను సరఫరా చేసి ప్రజలకు మంచి సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. అంతేకాకుండా, ఈ పెట్రోల్ బంక్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని పోలీస్ సంక్షేమ నిధికి (పోలీస్ వెల్ఫేర్) వినియోగిస్తామన్నారు. పోలీసు శాఖ కు, హెచ్పీఎల్ రే 2011 నుండి ఈ రకమైన అనుబంధం ఏర్పడిందన్నారు. కాకినాడ, విజయనగరం, విశాఖపట్నం, పలు చోట్ల పెట్రోల్ పంప్ స్టేషన్లు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, రాయలసీమ హెచ్ పి సిఎల్ రీజియన్ రీజనల్ మేనేజర్ మన్మథరావు, ఆదోని డీఎస్పీ హేమలత, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, ఆదోని రెండవ పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఇతర సీఐలు రామలింగమయ్య, నల్లప్ప, గౌస్, శ్రీరామ్, ఆర్ ఎస్సై ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలి





**- అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

మనగళం, కర్నూలు సిటీ : అన్న క్యాంటీన్ ద్వారా నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అన్న క్యాంటీన్‌ను జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లుతో కలిసి తనిఖీ చేశారు. భోజన నాణ్యత, వంటశాల, పాత్రల శుభ్రత, భోజనం చేసే ప్రాంతం, కూర్చునే సౌకర్యాలు, టోకెన్ వ్యవస్థ, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం క్యాంటీన్ సిబ్బంది, భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం ఎలా ఉంది అని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భోజనం చేస్తున్న ఓ వ్యక్తి మాట్లాడుతూ..."మా బంధువు మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరాడు. అన్న క్యాంటీన్‌లోనే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేస్తున్నాం. తక్కువ ధరకు మంచి నాణ్యతతో భోజనం లభిస్తోంది. బయట కంటే ఇక్కడి భోజనం చాలా బాగుంది" అని తెలిపారు. మిగిలిన వారు కూడా భోజనం రుచిగా ఉందని తెలిపారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో లోపాలు ఉండకూడదని, శుభ్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. భోజన నాణ్యతపై రోజువారీ తనిఖీలు నిర్వహించి, రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**- డిసెంబర్ 13న కోర్టు ఆవరణాలలో కార్యక్రమం - జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి**

మనగళం, కర్నూలు సిటీ : డిసెంబర్ 13వ తేదీ శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయ సేవా సదన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్గదర్శకాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 13 వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ కోసం ఉమ్మడి జిల్లాలో మొత్తం 27 బెంచ్‌లు ఏర్పాటు చేయగా, అందులో కర్నూలు నగరంలో 7 బెంచ్‌లు, మిగిలిన 20 బెంచ్‌లు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ కోర్టుల్లో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఏడాదిలో నాల్గవ సారి జాతీయ లోక్ అదాలత్ ని నిర్వహించడం జరుగుతోందని, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో మొత్తం 31వేల పెండింగ్ కేసులు ఉండగా, లోక్ అదాలత్ ద్వారా 10 వేల కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యం ప్రజలకు తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో, సులభంగా, స్నేహపూర్వకంగా, శాశ్వత పరిష్కారం అందించడం అన్నారు. ఈ కేసులకు సంబంధించి పై కోర్టులకు అప్పీలు చేసే అవసరం ఉండదు అని వివరించారు. ఇరు వర్గాల మధ్య పరస్పర అంగీకారంతో ఉత్తమమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అలాగే కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే, కక్షిదారులకు తిరిగి చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించేందుకు లోక్ అదాలత్ అత్యంత ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ట్రాఫిక్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, సివిల్ వివాదాలు, కుటుంబ సంబంధిత కేసులు, విద్యుత్ బిల్లులు, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వంటి అనేక రకాల కేసులు ఈ కార్యక్రమంలో త్వరితంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.




పెండింగ్ కేసులను పరిష్కరించుకునేందుకు ఈ జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుత అవకాశమని, వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పిలుపునిచ్చారు.

## రోహిత్, కోహ్లీ శాలరీల్లో రెండు కోట్ల కోత?




ముంబై , డిసెంబర్ 11 , మనగళం, టీమిండియా క్రికెటర్లకు ప్రతి సంవత్సరం బీసీసీఐ చెల్లించే వార్షిక కాంట్రాక్టుల్లో మార్పులుజరుగనున్నాయి. ముఖ్యంగా ఏ-ప్లస్ కేటగిరీలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జీతాల్లో కోత పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కేటగిరీలో ఏడుకోట్లు శాలరీ అందుతున్న కోహ్లీ - రోహిత్ రాబోయే కాంట్రాక్టులో ఏ కేటగిరీలోకి దిగజారే అవకాశం కనిపిస్తోంది. టెస్టులు, టీ20ల నుంచి ఈ ఇద్దరూ దూరమై కేవలం వన్డేలకే పరిమితమవడంతో, వారి గ్రేడింగ్‌లో మార్పు తప్పదని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి. కాంట్రాక్టు వర్గీకరణ ప్రకారం ఏ- ప్లస్ కేటగిరీ నుంచి ఏ కేటగిరీకి మారితే జీతం ఏడుకోట్ల నుంచి ఐదుకోట్లకు తగ్గుతుంది. అంటే ఒక్కో ఆటగాడికి రెండుకోట్లు తగ్గినట్లే. బీసీసీఐ ఆటగాళ్లను నాలుగు కేటగిరీల్లో విభజిస్తుంది. ఏ-ప్లస్ వర్గంలో అత్యధిక శాలరీ చెల్లిస్తారు. తరువాత ఏ, బీ, సీ కేటగిరీలు ఉంటాయి. కోహ్లీ, రోహిత్ ఇప్పటికీ ఏ-ప్లస్ జాబితాలో ఉన్నప్పటికీ, అన్ని ఫార్మాట్లలో ఆడకపోవడం వల్ల ఈసారి డిమోషన్‌కు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని అంచనా. ఇక ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించినా, టెస్ట్ క్రికెట్‌లో కొనసాగుతున్నందున అతడు ఏ-ప్లస్ కేటగిరీలో కొనసాగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వార్షిక కాంట్రాక్టు జాబితాను బీసీసీఐ త్వరలో విడుదల చేయనుంది. ఈసారి లిస్టులోని మార్పులు, ముఖ్యంగా కోహ్లీ- రోహిత్ గ్రేడింగ్‌పై ఏ నిర్ణయం తీసుకుంటారన్నది అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## మహిళా క్రికెటర్లకు శుభవార్త



న్యూఢిల్లీ , డిసెంబర్ 11 , మనగళం, భారత మహిళా క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ మరొక కీలక నిర్ణయానికి సిద్ధమైంది. ఇటీవల స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు తొలి ఐసీసీ ట్రోఫీని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన నేపథ్యంలో, మహిళా క్రికెటర్లకు దేశవాళీ మ్యాచ్ ఫీజులను పెంచే దిశగా బోర్డు నిర్ణయం తీసుకోనుంది.

ఈ నెల 22న వర్చువల్‌గా జరగనున్న బీసీసీఐ సమావేశంలో మ్యాచ్ ఫీజుల సవరణ ప్రధాన అంశంగా చర్చకు రానుంది. ప్రస్తుతం పురుషుల కంటే ఎంతో తక్కువగా ఉన్న మహిళా క్రికెటర్ల దేశవాళీ వేతనాలను పెంచి వారిని మరింత ప్రోత్సహించాలని బోర్డు భావిస్తోంది. టీమ్ ఇండియా ప్రపంచవిజేతగా నిలిచిన తర్వాత మహిళా క్రికెట్ దేశవ్యాప్తంగా మరింత ఆదరణ పొందుతుండటం కూడా ఈ నిర్ణయానికి ఉత్సాహాన్నిస్తోంది.

అదే సమావేశంలో పురుషుల జట్టు వార్షిక సెంట్రల్ కాంట్రాక్టు అంశం కూడా చర్చకు రానుంది. టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేలకు మాత్రమే పరిమితమవుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ప్రస్తుతం ఉన్న ఏ%-%ప్లస్ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌కు మార్చే అవకాశాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ మార్పుతో వార్షిక జీతం కాస్త తగ్గవచ్చని అంచనా.

అంపైర్లు, మ్యాచ్ రిఫరీల ఫీజుల పెంపు, బీసీసీఐ డిజిటల్ ఆస్తుల అప్‌డేట్స్, గత సమావేశ నిర్ణయాల పరిశీలన వంటి అంశాలు కూడా ఎజెండాలో భాగమయ్యాయి.

మహిళా క్రికెటర్లకు పెరిగే ఫీజులు వారికి ఆర్థిక భరోసాతో పాటు మరింత ప్రోత్సాహాన్నివ్వనున్నాయని స్పష్టమైంది. టీమ్ ఇండియా మహిళలు ప్రపంచ స్థాయిలో చూపుతున్న ప్రతిభ కొనసాగాలంటే, ఈ నిర్ణయం కీలక మలుపుగా నిలిచే అవకాశముంది.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.